## క్లుప్తంగా

### ప్రజల ముంగిటకే సేవలు



సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి బొత్స

గుర్ల: గ్రామ సచివాలయవ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలన్నీ ప్రజల ముంగిటకే అందిస్తున్నామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. మండలంలోని పకీరుకిట్టాలిలో రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. సచివాలయాల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, కలెక్టర్ నాగలక్ష్మి, చీపురుపల్లి ఆర్డీఓ అప్పారావు, ఎంపీపీ పొట్నూరు ప్రమీల, జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి కె.వి.సూర్యనారాయణరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు పొట్నూరు సన్యాసినాయుడు, బెల్లాన బంగారునాయుడు, ఎంపీడీఓ కల్యాణి, తహసీల్దార్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### విత్తన శుద్ధిపై అవగాహన



రైతులతో వరి విత్తనశుద్ధి చేయిస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

వేపాడ: మండలంలోని నీలకంఠరాజపురం గ్రామంలో రైతులకు వరి విత్తన శుద్ధిపై ప్రకృతి వ్యవసాయ మండల యాంకర్ సన్యాసమ్మ నేతృత్వంలో సోమవారం అవగాహన కల్పించారు. బీజామృతంతో విత్తనశుద్ధి చేసే విధానాన్ని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులకు ప్రయోగాత్మకంగా వివరించారు. అలాగే బీజామృతం తయారీపైన అవగాహన కల్పించారు. సన్యాసమ్మ మాట్లాడుతూ 20 లీటర్ల నీటిలో అయిదు కిలోల ఆవుపేడ, అయిదు లీటర్ల గోమూత్రం కలిపి 24 గంటలు నిల్వ చేయాలని, అనంతరం దానికి 150 గ్రాముల గుల్ల సున్నం కలిపాలని చెప్పారు. ఈ మిశ్రమాన్ని విత్తనాలపై చల్లి విత్తనశుద్ధి చేయాలని సూచించారు.

### సౌండ్ సిస్టం వితరణ



దాత సత్యనారాయణ దంపతులను సత్కరిస్తున్న మహిళల కోలాట బృందం

లక్కవరపుకోట: మండలంలోని దాసుళ్ల పాలెం గ్రామానికి చెందిన మహిళల కోలాట బృందానికి వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గుమ్మడి సత్యనారాయణ తన పుట్టినరోజు సందర్భంగా సోమవారం రూ.15 వేల విలువైన సౌండ్ సిస్టం అందజేశారు. దాత సత్యనారాయణ దంపతులను కోలాటం బృందం ఘనంగా సత్కరించింది.

### చిరుధాన్యాల సాగుతో అధిక లాభాలు



చీడివలసలో రైతులకు సూచనలు చేస్తున్న హేమసుందర్

కొత్తవలస: చిరుధాన్యాల సాగుతో అధిక లాభాలు సాధించవచ్చని, వాటిని ఆహారంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చని ప్రకృతి వ్యవసాయం రీజనల్ టెక్నికల్ అధికారి హేమసుందర్ అన్నారు. మండలంలోని గొల్లలపాలెం, చీడివలస గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న చిరుధాన్యాల పంటలను సోమవారం ఆయన పరిశీలించారు. సాగుకు సంబంధించి రైతులకు పలు సూచనలు చేశారు. కొర్రలు, సజ్జల పంటల్లో అంతర్ పంటలగా గోంగూర, తోటకూర,బొబ్బర్లు, బరాబటి,మినములుసాగు చేసుకోవచ్చని ఆయన చెప్పారు. అంతర పంటలతో అదనపు ఆదాయం పొందవచ్చని, ప్రధాన పంటలకు తెగుళ్లు సోకకుండా నివారించవచ్చని అన్నారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

### డైట్ ఫెయిలైన విద్యార్థులకు మరో అవకాశం

నెల్లిమర్ల రూరల్: ఈ నెల 12 నుంచి 15 వరకు డైట్, డీఈఎల్ఈడీ ఫెయిల్ అయిన విద్యార్థులకు పరీక్షలు నిర్వహించనున్నట్టు వేణుగోపాలపురం డైట్ ప్రిన్సిపల్ తిరుపతినాయుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ డైట్, డీఈఎల్ఈడీ కళాశాలల్లో 2015 నుంచి 2020 వరకు డైట్ చదివి రెగ్యులర్ సబ్జెక్ట్‌లతో పాటు ప్రాక్టికల్ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. అలాగే 2021 – 23 రెగ్యులర్ విద్యార్థులకు రెండో సెమిస్టర్ ప్రాక్టికల్ పరీక్షలు అవే తేదీల్లో జరుగుతాయన్నారు.

# సచివాలయ వ్యవస్థతో ప్రజలవద్దకే పాలన



బానాది సచివాలయ భవనం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

- సచివాలయాల భవనాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కడుబండి

వేపాడ: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ సచివాలయ వ్యవస్థను నెలకొల్పి ప్రజల వద్దకే పాలన తీసుకువచ్చారని, అవినీతి, లంచగొండితనం లేకుండా ప్రజల ఇంటి ముంగిటకే ప్రభుత్వ సేవలు అందిస్తున్నామని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని వావిలపాడు, బానాది గ్రామ సచివాలయ నూతన భవనాలను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గాంధీజీ కలలు గన్న గ్రామస్వరాజ్యాన్ని సీఎం జగన్ సాకారం చేశారన్నారు. సచివాలయ వ్యవస్థ వచ్చిన తర్వాత ప్రజలకు ప్రభుత్వసేవల కోసం మండల, జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సిన పని తప్పిందన్నారు. పల్లెల్లోనే అన్ని ప్రభుత్వ సేవలు అందుతు న్నాయని చెప్పారు. సంక్షేమం, అభివృద్ధికి సీఎం జగన్ సమ ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీల్లో 98 శాతం అమలు చేయడంతో ఎమ్మెల్యేలం అంతా ధైర్యంగా గడప గడపకూ వెళ్లగలుగుతున్నామని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, జెడ్పీటీసీ ఎస్.అప్పారావు ఆయా గ్రామాల సర్పంచ్‌లు బీల రాజేశ్వరి, కర్రి యశోద, ఎంపీటీసీ గొంప తులసి, లక్ష్మి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జగ్గుబాబు, ఉత్తరాంధ్ర పంచాయతీరాజ్ కన్వీనర్ మెరపల సత్యనారాయణ, పంచాయతీరాజ్ డీఈ స్వామినాయుడు, తహసీల్దార్ ప్రసన్నకుమార్, ఏఈ మహమ్మద్ ఖుర్షిద్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

**అసంబద్ధ వాఖ్యలు మానుకోవాలి**

నిస్వార్థంగా ప్రజాసేవ చేస్తున్న గ్రామ వలంటీర్లను అభినందించాల్సింది పోయి వారిని అవమానించేలా జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అసంబద్ధ వాఖ్యలు చేయడం తగదని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. బానాదిలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వలంటీర్లపై పవన్ వాఖ్యలు దారుణమని, ఆ ఆరోపణలను ఖండిస్తున్నామన్నారు. పార్టీలకతీ తంగా ప్రజలందరికీ పారదర్శకంగా సేవలందిస్తున్న వలంటీర్ల మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడటం సమంజసం కాదన్నారు. రాజకీయ లబ్ధి కోసం ఇటువంటి నీచ ఆరోపణలు తగదన్నారు. గ్రామాల్లో అవ్వాతాతలకు పింఛన్ అందించడం దగ్గర నుంచి వారికి కేటాయించిన గృహాలకు సంక్షేమపథకాలు అందించడం, కరోనా సమయంలో ధైర్యంగా ప్రజలకు సేవలు అందించిన వలంటీర్లను అభినందించాల్సింది పోయి తప్పుగా మాట్లాడడం రాజకీయనాయకులకు మంచిది కాదన్నారు.

# అన్నివర్గాల సంక్షేమమే లక్ష్యం



పథకాల లబ్ధిదారులకు సీఎం సందేశ పత్రాన్ని అందజేస్తున్న నాయకులు

చీపురుపల్లిరూరల్(గరివిడి): అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి అనేక పథకాలు అమ లు చేస్తున్నారని ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు అన్నారు. గరివిడి మండలంలోని కాపుశంబాం గ్రామంలో సోమ వారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు ఇంటింటికీ వెళ్లి పథకాలు అందుతున్నాయా లేదా సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ప్రజలను ఆరా తీశారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు మాట్లాడుతూ ఇది పేదల ప్రభుత్వమని అన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులందరికీ పథకాలను అందిస్తున్న ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. స్థానిక పీఏసీఎస్ అధ్యక్షుడు లెంక శ్రీరాములు, వైస్ ఎంపీపీ గుడివాడ శ్రీరాములనాయుడు, జేసీఎస్ ఇన్‌చార్జి పొన్నాడ కుమార్, ఎంపీటీసీ కడుమల రాంబాబు, నాయకుడు అలమండ అప్పలనాయుడు, ,సచివాలయ ఉద్యోగులు,వలంటీర్లు పాల్గొన్నారు.

## సమష్టి కృషితో అభివృద్ధి

శృంగవరపుకోట: స్థానిక మేజర్ పంచాయతీలో సమస్యల పరిష్కారానికి అంతా కలిసి పనిచేద్దామని, పాలకవర్గం, అధికారుల సమష్టి కృషితో పంచాయతీని అభివృద్ధి పథంలో నడుపుదామని సర్పంచ్ సంతోషి కుమారి అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో కార్యనిర్వహణాధికారి శ్రీనివాస్ నేతృత్వంలో సర్పంచ్ అధ్యక్షతన పంచాయతీ సాధారణ సర్వ సభ్యసమావేశం సోమవారం నిర్వహించారు. ఇంటి పన్ను వసూళ్లు, 15వ ఆర్థిక సంఘం నిధుల ఖర్చు, గాంధీపార్క్ సుందరీకరణ తదితర అంశాలకు తీర్మానాలు చేసి ఆమోదించారు. మొండి వీధిలో నుయ్యి మరమ్మతులు, సీసీ రోడ్ల నిర్మాణం, కళింగెడ్డలో పూడికల తీత వంటి పనులను 15 ఆర్థిక సంఘం నిధులతో చేపట్టేందుకు ప్రతిపాదనలు చేశారు. ఉపసర్పంచ్ మోపాడ కుమార్, గనివాడ శ్రీను, సీహెచ్.శేషగిరి, ఎం.కృష్ణవేణి, సీదరి బార్నో, కొటాన ఈశ్వరి, మజ్జి శేఖర్, సీహెచ్.నిర్మల తదితరులు పాల్గొన్నారు.



సర్వసభ్య సమావేశానికి హాజరైన సభ్యులు

# సమస్యలకు సకాలంలో పరిష్కారం



బొండపల్లి: జగనన్నకు చెబుదాం' సమీక్షలో మాట్లాడుతున్న ఎంపీపీ చలంనాయుడు



గజపతినగరం: అధికారులతో సమావేశమైన ఎంపీడీఓ కిశోర్ కుమార్



బొండపల్లి: స్పందనలో వినతలు స్వీకరిస్తున్న అధికారులు



దత్తిరాజేరు: అధికారులతో సమావేశమైన మండల ప్రత్యేక అధికారి జనార్దన్

బొండపల్లి: 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమంలో భాగంగా హెల్ప్‌లైన్‌కు అందిన ప్రతీ ఫిర్యాదుకు సకాలంలో పరి ష్కారం చూపాలని అధికారులు, పంచాయతీ కార్యదర్శు లను ఎంపీపీ చల్లా చలంనాయుడు ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులతో సోమవారం ఆయన సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 'జగనన్నకు చెబుదాం' హెల్ప్‌లైన్‌కు అందిన ఫిర్యాదుల్లో పరిష్కరించడానికి అవకాశం లేనివి ఏమైనా ఉంటే అందుకుగల కారణాలను సంబంధిత ఫిర్యాదు దారుకు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ డి.జి.ఎస్.ఎం.ప్రసాదరావు, ఎంపీడీఓ వై.వి.రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

**అవగాహన కల్పించండి**

గజపతినగరం: సమస్యలపై హెల్ప్‌లైన్‌లో ఫిర్యాదులు స్వీకరించే 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమంతో పాటు ప్రతీ సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వ హించే 'స్పందన' కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీడీఓ కిశోర్‌కుమార్ అధికారులకు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం 'స్పందన' నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. 'జగనన్నకు చెబుదాం' హెల్ప్‌లైన్‌కు అందిన ఫిర్యాదులకు తక్షణం పరిష్కారం చూపాలని ఆదేశించారు.

**సమస్యల పరిష్కారానికి చర్యలు**

బొండపల్లి: 'స్పందన'లో అందిన అర్జీలను పరిశీలించి ప్రతి సమస్యనూ పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ వై.వి.రాజేంద్రప్రసాద్ మండల అధికారులను కోరారు. స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో సోమవారం 'స్పందన' కార్యక్రమం నిర్వహించారు. వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈఓపీఆర్డీ సుగుణాకరరావు, తహసీల్దార్ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

**గ్రామాల్లో సమస్యలు తలెత్తకూడదు**

దత్తిరాజేరు: గ్రామాల్లో తాగునీరు, పారిశుధ్య, తదితర సమస్యలు తలెత్తకుండా పంచాయతీ కార్యదర్శులు బాధ్యత తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి జనార్దన్ ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన 'స్పందన' కార్యక్రమానికి హాజరై ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం అధికారులతో పలు అంశాలపై సమీక్షించారు.

# 'జగనన్న సురక్ష'తో ఉచిత సేవలు



వల్లంపూడిలో మహిళకు ధ్రువపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

వేపాడ: 'జగనన్న సురక్ష' కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవసరమైన 11 రకాల ధ్రువపత్రాలను ప్రభుత్వం ఉచితంగా ఇంటి వద్దకే అందిస్తోందని, ఎవరికైనా అర్హత ఉండి పథకాల మంజూరులో ఏమైనా సాంకేతిక సమస్యలు ఉంటే పరిష్కరిస్తున్నామని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తెలిపారు. మండలం లోని వేపాడ, వల్లంపూడి గ్రామ సచివాలయాల పరిధిలో సోమవారం నిర్వహించిన జగనన్న సురక్ష క్యాంపుల్లో ప్రజలకు వివిధ ధ్రువపత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎంపీపీ సత్యవంతుడు, జెడ్పీటీసీ అప్పారావు, సర్పంచ్ రుద్ర అంజలీదేవి, ఎంపీటీసీ లక్ష్మి, ఉత్తరాంధ్ర పంచాయతీరాజ్ కన్వీనర్ ఎం.సత్యనారాయణ, తహసీల్దార్ ప్రసన్నకుమార్, ఎంపీడీఓ బి.ఎస్.ఎన్.కె.పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి కార్యక్రమాలు

### వంగరలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

దత్తిరాజేరు: మండలంలోని వంగర గ్రామంలో మంగళవారం సాయంత్రం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపిడీఓ సుబ్రహ్మణ్యం సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య పాల్గొని ప్రజలకు పథకాలు అందుతున్నాయా లేదా , ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకుంటారని పేర్కొన్నారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు, సంబంధిత సచివాలయ సిబ్బంది హాజరు కావాలని కోరారు.

### పాతబగ్గాం, మధుపాడలో 'జగనన్న సురక్ష'

గజపతినగరం రూరల్: మండలంలోని పాతబగ్గాం, మధుపాడ గ్రామాల్లో 'జగనన్న సురక్ష' క్యాంపులు మంగళవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కిశోర్ కుమార్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామాల్లో ప్రజలకు కావాల్సిన ధ్రువపత్రాల వివరాలను వలంటీర్లు నమోదు చేసుకున్నారని, 712 ధ్రువపత్రాలను ప్రజలకు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. స్థానిక సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

### నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గజపతినగరం: గజపతినగరంతో పాటు బొండపల్లి మండలంలో మంగళవారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని విద్యుత్ శాఖ ఏఈ కృష్ణమూర్తి సోమవా రం ఓ ప్రకటనలో తెలిపారు. గజపతి నగరం ఫీడర్ పరిధిలో 33 కేవీ విద్యుత్ లైన్లకు ఆనుకుని ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు పనులు చేపట్టనుండడంతో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

### మొక్కలతో పర్యావరణ పరిరక్షణ



మొక్కలు నాటుతున్న స్వచ్ఛంద సంస్థల సభ్యులు

వేపాడ: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని గ్రీన్ ఎర్త్ ఆర్గనైజేషన్ (జియో) వ్యవస్థాపకుడు బి.రామకృష్ణ పిలుపునిచ్చారు. మండలంలోని ఓబలయ్యపాలెంలో గ్రామానికి చెందిన బొబ్బిలి లాస్యశ్రీ పుట్టినరోజు సందర్భంగా సమకూర్చిన కొబ్బ రి మొక్కలను ఆ గ్రామంలోని ముత్యాలమ్మ గుడి ఆవరణలో సోమవారం నాటారు. ఈ సందర్భంగా జియో వ్యవస్థాపకుడు రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పుట్టిన రోజున, శుభకార్యాలు సందర్భంగా పదిమొక్కలు నాటాలని సూచించారు. కార్యక్రమంలో సిమ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ విజయలక్ష్మి, సర్పంచ్ దివదారి లక్ష్మి, వైస్ సర్పంచ్ సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘోషా ఆస్పత్రిలో అరుదైన శస్త్రచికిత్స

- మహిళ కడుపులో నుంచి నాలుగు ఫైబ్రాయిడ్స్ తొలగింపు

విజయనగరం ఫోర్ట్: మూడు నెలలుగా తీవ్ర ఇబ్బంది పడుతున్న మహిళకు ఘోషా ఆస్పత్రి వైద్యులు బాధ నుంచి విముక్తి కల్పించారు. ఈ మేరకు వైద్యులు సోమవారం అరుదైన శస్త్రచికిత్స నిర్వహించి బాధిత మహిళ కడుపులోనుంచి నాలుగు కణితులను తొలగించారు. వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని కొత్తపేటకు చెందిన 30 ఏళ్ల అవివాహిత మూడు నెలలుగా తీవ్రరక్తస్రావంతో బాధపడుతోంది. దీంతో ఈనెల 5వతేదీన ఘోషా ఆస్పత్రి ఓపీ విభాగంలో చూపించుకోగా స్కానింగ్‌లో ఆమె కడుపులో పెద్దసైజు ఫైబ్రాయిడ్స్ (కణితులు) నాలుగు, ఇన్‌ఫెక్షన్ ఉన్నట్లు గుర్తించి శస్త్రచికిత్స చేయాలని వైద్యులు ఆమెను ఆస్పత్రిలో చేర్పించారు. సోమవారం ఆమెకు శస్త్రచికిత్స చేసి ఫైబ్రాయిడ్స్ తొలగించారు. అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ చంద్రప్రభ (గైనకాలజీ), అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మానస, పోస్టు గ్రాడ్యుయేట్ సుభాషిణి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సత్యనారాయణ (ఎనస్తీషియా విభాగం), పోస్టు గ్రాడ్యుయేట్ హర్షిణి మహిళకు విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించడంతో ఆస్పత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ శుభశ్రీ అభినందించారు.

# భవన నిర్మాణాలను వేగవంతం చేయండి



సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ

- రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ

వేపాడ: శృంగవరపుకోట నియోజకవర్గంలో ప్రభుత్వ కార్యాలయాల భవన నిర్మాణాలను వేగవంతం చేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అధికారులు, ప్రజాప్రతినిధులకు, గుత్తేదారులను ఆదేశించారు. వేపాడ మండల పరిషత్ కార్యాలయం లో ఎస్.కోట నియోజకవర్గంలోని వేపాడ, ఎస్.కోట, ఎల్. కోట, జామి, కొత్తవలస మండలాల అధికారులు, గుత్తేదారులతో సోమవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శ్లాబ్‌లు పూర్తయిన సచివాలయ, రైతుభరోసా కేంద్రాలు, వెల్‌నెస్ కేంద్రాల భవనాలను ఆగస్ట్ 10లోగా, వివిధ దశల్లో ఉన్న భవనాలను సెప్టెంబర్ నెలాఖారుకు పూర్తి చేయాలని సూచించారు. బిల్లులు సకాలంలో అందిస్తున్నామని చెప్పారు. పూర్తయిన పనులకు సంబంధించిన బిల్లులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లను ఆదేశించారు. నియోజకవర్గంలో 104 సచివాలయ భవనాలకు 67 పూర్తయ్యాయని, రైతు భరోసా కేంద్రాల భవనాల్లో 97కు 45, వెల్‌నెస్ సెంటర్ల భవనాల్లో 85కు 30 పూర్తయ్యాయని పంచాయతీరాజ్ డీఈ స్వామినాయుడు మంత్రికి వివరించారు. ఆయా మండలాల్లో భవన నిర్మాణాలు పూర్తి చేసేలా ఎమ్మెల్యే శ్రీనివాసరావుతోపాటు ప్రజాప్రతినిధులు దృష్టిసారించి త్వరితగతిని పూర్తి చేయాలని, ఆగస్టులో మరోమారు సమీక్ష నిర్వహించనున్నామని మంత్రి చెప్పారు. కలెక్టర్ నాగలక్ష్మి, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, విశాఖపట్నం ఎంపీ ఎం.వి.వి.సత్యనారాయణ, ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, డీసీసీబీ చైర్మన్ చినరామునాయుడు, రాష్ట్ర కొప్పలవెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రొంగలి జగన్నాథం, ఎంపీపీ సత్యవంతుడు, జెడ్పీటీసీ అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌అండ్‌బీ రోడ్డుకు మహర్దశ

- రూ 4.40కోట్లతో కొత్తవలస-విజయనగరం రోడ్డు విస్తరణ
- ఆర్‌అండ్‌బీ డీఈ ఎస్. శ్రీనివాసరావు



కొత్తవలస- విజయనగరం రోడ్డులో కొత్తవలస జంక్షన్ వద్ద తాత్కాలిక మరమ్మతులు ప్రారంభించిన ఆర్‌అండ్‌బీ అధికారులు

కొత్తవలస: కొత్తవలస-విజయనగరం ఆర్‌అండ్‌బీ రోడ్డుకు మహర్దశ పట్టనుంది. ఈ రోడ్డు విస్తరణ పనులకు రూ.4.40కోట్లతో అంచనాలు తయారు చేశామని అర్‌అండ్‌బీ డీఈ ఎస్.శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. ప్రస్తుతం టెండర్ ప్రక్రియలో ఉందని మరో నెల రోజుల లోగానే పనులు ప్రారంభిస్తామన్నారు. ఈ రోడ్డులో పెద్ద పెద్ద కర్మాగారాలు ఉండడం చేత భారీ వాహనాలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటాయి. అలాగే కంటకాపల్లి రైల్వేస్టేషన్ యార్డు నుంచి ఐరన్, బొగ్గు వంటివి నిత్యం లారీలతో రవాణా చేస్తుంటారు. దీంతో ఈ రోడ్డు కొంతమేర దెబ్బతింది. ప్రస్తుతం ద్విచక్ర వాహన దారులు, ఆటోవాలాలు ప్రయాణించేందుకు నానాఅవస్థలు పడడమే కాకుండా విపరీతమైన దుమ్ము రేగి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో అధికారులు స్పందించి రోడ్డు విస్తరణ పనులకు సిద్ధమయ్యారు. ప్రస్తుతం ఈ రోడ్డులో తాత్కాలికంగా మరమ్మతులు నిర్వహిస్తున్నట్లు డీఈ శ్రీనివాస రావు తెలిపారు.

# గర్భిణులకు వైద్యపరీక్షలు



జామి: గర్భిణులకు భోజనాలు వడ్డిస్తున్న నిర్వాహకులు



దత్తిరాజేరు: గర్భిణులకు వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్ స్రవంతి

దత్తిరాజేరు: ప్రధానమంత్రి మాతృసురక్ష అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కె.కొత్తవలస పీహెచ్‌సీలో వైద్యాధికారి స్రవంతి 35 మంది గర్భిణులకు సోమవారం వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు క్రమం తప్పకుండా వైద్యతనిఖీలు చేయించుకోవాలని, మందులు వాడాలని, విధిగా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఆకుకూరలు, కాయగూరలు, పండ్లు తీసుకోవాలని చెప్పారు.

**గర్భిణులకు భోజనాలు**

జామి: స్థానిక పీహెచ్‌సీలో వైద్యాధికారి సామ్రాజ్యలక్ష్మి 120 మంది గర్భిణులకు సోమవారం వైద్య తనిఖీలు చేశారు. గర్భిణులకు బెంగళూరులో ఉద్యోగం చేస్తున్న రమేష్ భోజనాలు ఏర్పాటు చేశారు. స్థానికుడు నార్లమహంతి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# పాడిపరిశ్రమ అభివృద్ధికి సహకారం



పాడిరైతుకు పశుగ్రాస విత్తనాలు అందజేస్తున్న డీడీ రమణ, తదితరులు

- పశుసంవర్ధకశాఖ డీడీ వై.వి.రమణ

శృంగవరపుకోట: పాడిపరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అన్నివిధాలా సహాయ సహకారాలు అందిస్తోందని పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ వై.వి.రమణ అన్నారు. నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్, పశుగ్రాస వారోత్సవాల సందర్భంగా మండలంలోని పోతనాపల్లి గ్రామంలో స్థానిక, పరిసర గ్రామాల పాడి రైతులతో సోమవారం సమావేశం నిర్వహించారు. పశుపోష ణ, పాడిపరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సాహకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతుల కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తోందన్నారు. 75 శాతం రాయితీపై పశుగ్రాస విత్తనాలు, 60 శాతం రాయితీపై పశుదాణా, 50శాతం రాయితీపై పశుగ్రాసం కత్తిరించే యంత్రాలను, ఆడదూడల ఉత్పత్తి కోసం ప్రత్యేక ఇంజెక్షన్లు అందిస్తున్నామన్నారు. ఏడీ డాక్టర్ టి.టి.ఎం.కన్నంనాయుడు వివిధ రకాల పశుగ్రాసాలు వాటి వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఏడీ డాక్టర్ బి.చలపతిరావు బహువార్షిక, వార్షిక పశుగ్రాసాల గురించి వివ రించారు. సర్పంచ్ వెంకటరావు, మండల పశువైద్యాధికారి హేమ, వెటర్నరీ అసిస్టెంట్లు, గోపాలమిత్రలు పాల్గొన్నారు.